**ఆఫీస్ నుంచి ఆరు గంటలకి ఇంటికి వచ్చాడు రామానుజం. ఇంట్లో అడుగుపెట్ట గానే ఏదో వంటకం చేస్తున్నట్లు ఘుమ ఘుమా వాసన వస్తోంది.** రామానుజం వచ్చి తాపీగా సోఫాలో వాలిపోయాడు. ఎదురుగా చూస్తే కొత్త టి.వి. ఉంది. ఇటూ అటూ ఒకసారి తల తిప్పి చూశాడు. వచ్చింది తన ఇంటికేనా..? తన ఇంటికే వచ్చాడు. అయినా ఏదో అనుమానం. ఇది నిజమా, కల గంటున్నాడా? తనని తాను గిల్లి చూసుకు న్నాడు. కాస్త గట్టిగానే గిల్లుకున్నట్లున్నాడు కెవ్వుమని అరిచాడు. ఇంతలో కమల లోపల నుంచి పరిగెత్తుకుంటూ వచ్చి "ఏమైందండీ" అని అడిగింది.



"ఏవోయ్! మీ నాన్న మన పెళ్ళికి కట్నం తక్కువ ఇచ్చానని ఇప్పుడు ఫీలవుతున్నాడా ఏంటి? ఇప్పుడు టి.వి. గిఫ్ట్‌గా పంపాడు" అన్నాడు నవ్వుతూ.

"మీకు ఇచ్చిన ఆ లక్ష రూపాయలే ఎక్కువ" అంది కమల జవాబుగా.

"ఆ లక్ష రూపాయలు నా చేతికి ఇచ్చాడా ఏంటి? నీ పేరు మీద ఫిక్సడ్ డిపాజిట్ వేశాడు. ఆ లక్ష రూపాయలు ఇవ్వ షేర్స్‌లో పెడతానంటే వినవు కదా! ఆ బ్యాంకు ఇచ్చే ఐదు పర్సెంట్ వడ్డీతో ఏం చేసుకుంటాం?"

"ఆ షేర్స్‌లో రిస్క్ నాకు ఇష్టం లేదు లెండి"

'ఆ రిస్క్ సంగతి అలా ఉంచు. మీ అన్నయ్య నీపై ప్రేమ పొంగి అమెరికా నుండి టి.వి. పంపించాడా ఏంటి?" హుషారుగా అన్నాడు రామానుజం. అతనికి టి.వి. ఫ్రీగా వచ్చినట్లు, ఇప్పుడు అది కొనే బాధ తప్పినట్లు సంతోషంలో మునిగి తేలుతున్నాడు.

"టి.వి. నేనే కొన్నాను" అంది కమల కాస్త స్వరం తగ్గించి.

టి.వి. కొన్నందుకు రామానుజం ఏమం టాడో అని కమలకి ఒకవైపు భయంగా కూడా ఉంది.

'రామానుజం షాక్ తిన్నట్లు నిలబడి పోయాడు. రెండు నిమిషాలకు తేరుకొని "నీకు డబ్బులు ఎక్కడివి?" అని అరిచాడు.

రామానుజానికి కొత్త వంటకం టేస్ట్ చెయ్య డం అంటే ఇష్టం. అందుకే అతన్ని ఆ టి.వి. విషయం నుండి డైవర్ట్ చేయడం కోసం పక్కింటి పిన్ని వాళ్ళ ఇంటికి వెళ్ళి కమల పాత పత్రికలు తిరగేసి కొత్త వంటకం చేయడం చదివి నేర్చుకొని చేసి పెట్టింది.

"ఎందుకు అలా అరుస్తారు. ఇదిగో ఈ 'చింగ్‌చాంగ్ చామిన్స్' టేస్ట్ చేసి ఎలా ఉందో చెప్పండి" అని వంటింట్లో నుండి వచ్చి రామానుజం చేతికి ప్లేట్ అందిస్తూ అంది.

"ముందు ఆ టి.వి. కి డబ్బులు ఎక్కడి నుంచి వచ్చాయో చెప్పు" అని తనకిచ్చిన ప్లేట్ వంక కనీసం చూడకుండా దాన్ని సోఫా ముందు ఉన్న టీపాయ్‌పై పెడుతూ అన్నాడు.

# పాపం రామానుజం

## జి. తులసీరాం

"ఆ టి.వీ. కొనడానికి డౌన్ పేమెంట్ అక్కర లేదంట! నెలకి వెయ్యి రూపాయలు మాత్రమే. అలా ఒకటిన్నర సంవత్సరం కడితే పోయింది. ఇంటరెస్ట్ కూడా ఎక్కువ లేదు. లెక్క కడితే రెండు వేలు అవుతుంది అంతే. అందుకే ఒకటి తీసుకున్నాను" అంది.

"రెండు వేలే అని అంత తాపీగా చెప్తున్నావు. అసలు అలా అప్పు పెట్టి ఎందుకు కొనటం?

కొన్ని రోజులు ఆగితే అలా ఇంటరెస్ట్ పొరేసు కోకుండా కొనొచ్చు కదా! నీకెందుకు అంత తొందర? ఇలా కొనడం నాకు ఇష్టం ఉండదని తెలుసుకదా!" అన్నాడు మళ్ళీ అరుస్తూ.

"మీకు మాత్రం పాటలు వినడం ఇష్టం అని కిందటి నెల మ్యూజిక్ సిస్టమ్ కొనుక్కున్నా రుగా. ఇప్పుడు నాకు ఇంట్లో ఒక్కర్తనే ఉండడంవల్ల బోరు కొడుతోంది. "అత్తను మించిన కోడలు" సీరియల్ చాలా బాగుందట. పక్కింటి పిన్నిగారు ఒక్కటే పొగిడేస్తూ ఉంది. డైలీ సీరియల్ చూడ్డం కోసం కొనేశాను" అని టక్కుటక్కుమని గంటకి ఇరవై మైళ్ళ వేగంతో వెళ్ళే మన 'సూపర్ ఫాస్ట్' ట్రెయిన్‌లా తల వంచుకొని చెప్పేసింది.

"ఆ మ్యూజిక్ సిస్టమ్ కొనాలని మూడు సంవత్సరాల నుంచి డబ్బు కూడబెడితే ఇప్పుడు కుదిరింది. హు 'అత్తను మించిన కోడలు' చూడాలని నువ్వు ఇన్‌స్టాల్‌మెంట్‌లో టి.వి. కొన్నావా?" అన్నాడు రామానుజం దీనంగా. ఇప్పుడు తన కోపం జాలిగా మారింది.


❊ ❊ ❊

ఒక నెల తర్వాత...కమల రెడీ అయ్యి రామానుజం కొరకు ఎదురు చూస్తూ ఉంది. రామానుజం, కమల "అడక్కుండా చెప్పను. అడిగితే తంతా" అనే కొత్త సినిమాకి వెళ్దామని ప్లాన్ చేసుకున్నారు. కమలకి బాగా నచ్చిన హీరోది ఆ సినిమా. వారం రోజుల నుండి రామానుజాన్ని వెళ్దాం అని అన్నిరకాల హింసలు పెట్టి ఒప్పించింది. రామానుజం రోజూలాగానే ఆరు గంటలకు ఇంటికి వచ్చాడు. వెంటనే వెళ్ళి కాళ్ళు, చేతులు కడుక్కుని, నీట్‌గా రెడీ అయ్యి కమలతో కలిసి బయటకు నడిచాడు. అలా దారిలో వాళ్ళు కబుర్లు చెప్పుకుంటూ, నవ్వుకుంటూ వెళు తున్నారు. అప్పుడు కమల తన హ్యాండ్ బ్యాగులో నుంచి చిన్న మొబైల్ తీసి రామా నుజం చేతిలో పెట్టింది. రామానుజం దాన్ని చూసి "అరె ఇది మన మొబైల్‌లా లేదే!" అన్నాడు.

"అవునండీ! ఈ రోజు పక్కింటి పిన్నిగారు పిలిస్తే ఆవిడతోపాటు షాపింగ్‌కి వెళ్ళాను. అక్కడ నోకియా కంపెనీవాళ్ళు పాత మొబైల్‌కి కలర్ మానిటర్ ఎక్స్‌ఛేంజ్ ఆఫర్ ఇస్తున్నారు. డబ్బులు కూడా ఎక్కువేమీ కాదు. మా అన్నయ్య కలర్ మొబైల్ నుండి పంపించే యం.యం.యస్.లు ఇందులో పిచ్చి గీతలుగా వస్తున్నాయి. అందులోనూ ఈ రోజే ఈ ఆఫర్‌కి ఆఖరి తేదీ.. అందుకని" అంటూండ గానే ...

"ఆ అందుకని" అని అరవబోయిన రామానుజం, వాళ్ళు రోడ్డు మీద వున్నారని గ్రహించి స్వరం తగ్గించి అన్నాడు.

కమల రామానుజంకి ఇంటి నుండి బయటకు వచ్చినప్పుడు చెబితే అరవడని తెలుసు. అందుకే సమయం చూసి ఇప్పుడు చెప్పింది. రామానుజం ఇంటికి వెళ్ళే లోపులో దాని గురించి తెచ్చుకున్న కోపం కాస్త పోతుంది. రామానుజం అందరితో సరదాగా గడిపే మనిషి. అందరితో నవ్వుతూ



## రాయబారం కుదిరేనా?


కరీనాకపూర్ అంటే హిందీ పరిశ్రమలో చాలామందికి పడదు. అందుకే అమ్మడిని జగడాలమారి అని ముద్దుగా పిలుచుకుంటుంటారు. ముఖ్యంగా, కరీనాకి, అమీషా బిపాసాలకి అస్సలు పడదు. దీంతో ఈ వివాదాలకి స్వస్తి చెప్పాలనుకుని పెద్దరికం వహించనుంది ఈషాడియోల్. కరీనాకపూర్, బిపాసా, అమీషా లతో ఈ మధ్య ఒక్కోపూట హోటల్లో గడిపి వారి మధ్య సయోధ్య కుదర్చడానికి ప్రయత్నాలు మొదలు పెట్టిందట! కానీ ఈ జగడాలమారి మారేనా? అన్నది అసలు సందేహం.

మాట్లాడతాడు. అప్పుడప్పుడూ దేనిమూలంగా నైనా కోపం వస్తే వెంటనే దానిని కంట్రోల్ చేసుకోవడానికి సర్వవిధాలా ప్రయత్నిస్తాడు. ఈ విషయం కమలకు కూడా తెలుసు. అందుకే ఆమె అతడిని అడగకుండానే ఈ నిర్ణయం తీసుకొంది.

❊ ❊ ❊

పది రోజుల తర్వాత...

కమల టి.వి.లో 'పక్కింటి రామాయణం' అనే డైలీ సీరియల్ నాలుగు వందల యాభై నాలుగవ ఎపిసోడ్ చాలా ఆసక్తిగా చూస్తూ ఉంది. సాయంత్రం ఆరున్నర అయింది సమయం. అప్పుడు మోగింది ఫోన్. తను చూస్తున్న సీరియల్‌కి ఆటంకం కలిగిందని



## పుస్తకాలు

**జలగండం :**
కవిత, రచన:
వై. శ్రీరాములు.
పుటలు : 50
వెల రూ 30/-,
ప్రతులకు : విశాలాంధ్ర బుక్‌హౌస్ అన్ని బ్రాంచీలలోను

**50** పుటలతో కూడిన శ్రీరాములుగారి సుదీర్ఘ కవిత మహోన్నత ప్రయోగం. నేటి సమాజానికి కావలసినది ఇందు సామాన్య జనజీవన సరళికి కళ్ళకు కట్టినట్లు వివరించిన తీరు కొనియాడదగినది. భాషా ప్రయోగం, భావం వర్ణనాతీతం.

రచయిత హృదయాంతరాళలో దాగి వున్న ఆవేదనకు నిదర్శనం ఈ కవితలు.

యాభై పైచిలుకు , రాజయలసీమ ఎమ్మెల్యేలకు
అయిదేళ్ళకోసారి అసెంబ్లీ ఎన్నికలు ఆనంద ఋతువు
యాభై అయిదు సంవత్సరాలుగా
రాయలసీమకు మాత్రం మిగిలింది
అంతులేని కరువు.
ఈనాడు ఏజెండాలకు గుండె లుండవు గూండాలు తప్ప.

రచయిత భాషా ప్రయోగానికి, భావాన్ని అంతర్లీనంగా తెలియజేసే విధానానికి కరువుతో రణం పదం. అందులో కరువు-తో-రణంగా భావం స్ఫురింపచేయడం.

కరువు రాయలసీమలో సజీవంగా కొనసాగుతున్న జీవన మరణ సమస్య. ప్రగతిని ఆశించని ప్రజల ఇక్కట్లను పట్టించు కోని ప్రబుద్ధులవల్ల ఇవి సీమకే కాదు సీమాంతరాలకూ వున్న సమస్య.

అనేక సమస్యలతో సతమతమవుతున్న ఈ కుళ్ళిన సంఘంలో కరువు సమస్యను కవితా రూపంలో తెలియచేసే ఈ కవిత సంకుచిత భావాలతో కూడిన స్వార్థపరుల కళ్ళు తెరిపించ గలిగితే రచయితతో బాటు ప్రతి సమసమాజ వాదీ సంతృప్తి చెందుతాడు, సంతసిస్తాడు.

ఇక నగ్నముని మాటల్లో "ఈ పుస్తకం ప్రత్యేకమైనది. ప్రయోజనకరమైనది. ఇది నిజాన్ని చూపించేది. నిజంలా నిలిచేది."

**- గుడిమెట్ల చెన్నయ్య**

బాధపడుతూ ఈ టైమ్‌లో ఫోన్ చేసినందుకు ఆ చేసినవాడిని తిట్టుకుంటూ వెళ్ళి రిసీవర్ తీసి 'హలో' అంది.

"మీరు రామానుజంగారి వైఫ్ మాట్లాడుతున్నారా?" అటు నుండి ఎవరో అడిగారు.

"అవును. మీరు ఎవరు మాట్లాడుతున్నారు?" కమల అంది.

"రామానుజంగారికి ఆఫీస్ నుండి వస్తూంటే ఆక్సిడెంట్ అయింది. వారివద్ద నున్న ఐడెంటిటీ కార్డులో అడ్రస్ చూసి, ఫోన్ నెంబర్ వెతికి చేస్తున్నాను. ఆయనకు వెంటనే ఆపరేషన్ చెయ్యాలట. ఇక్కడ హాస్పిటల్లో రెండు లక్షలు అడుగుతున్నారు. డబ్బులు ఇస్తేగానీ ఆపరేషన్ మొదలెట్టనంటున్నారు. ప్రైవేట్ ఆసుపత్రి కదా! ఇక్కడికి దగ్గరలో ప్రభుత్వం ఆసుపత్రి కూడా లేదు. తొందరగా ఆ డబ్బు తెచ్చి ఆయనను కాపాడుకోండి. నేను 'సుఖీభవ' ఆసుపత్రి నుండి మాట్లాడుతున్నాను" అని చెప్పి ఆ వచ్చిన కాల్ కట్టయింది.

కమలకు ఏం చెయ్యాలో అర్థం కావడం లేదు. ఆమె చేతులు, కాళ్ళు వణుకుతున్నాయి. శరీరం నిలువునా కంపించిపోతోంది. మూడు నిముషాల వరకు ఆమెకి ఏం చెయ్యాలో తెలియక విలవిలలాడింది. తర్వాత కొంచెం కోలుకొని పుట్టింటికి ఫోన్ చేసింది. ఫోన్ రింగ్ అవుతోంది. కానీ ఎవరూ ఫోన్ తీయడం లేదు. కమల ఈ ఆలశ్యం తట్టుకోలేకపోయింది. ఎందుకు ఎవరూ ఫోన్ తీయడం లేదు? అని ఆలోచించసాగింది. అప్పుడు గుర్తొచ్చింది. ఆమెను వాళ్ళ అమ్మా నాన్నలు కాశీయాత్రకు వెళ్ళారని, రావడానికి ఇంకో పది రోజులు పడుతుంది అని....

తను ఇప్పుడు ఏమిచేయడం? బ్యాంక్‌లో ఆమె అకౌంట్‌లో లక్ష రూపాయలు ఉంది. కానీ ఈ సమయంలో బ్యాంక్ కూడా మూసేసి ఉంటుంది. ఇప్పుడు ఏం చేయడం? పక్కింటి పిన్ని దగ్గరకు పరుగెత్తుకుంటూ వెళ్ళింది. ఆమెకు జరిగింది చెప్పి రెండు లక్షలు కావాలంది. పక్కింటి పిన్నిగారు ఇంట్లో ఉన్న డబ్బు అంతా పెట్టి, సరిపోకపోగా మిగతా డబ్బులు ఇన్‌స్టాల్‌మెంట్‌లో కట్టేటట్లు రెండు రోజుల ముందే కొత్త వాషింగ్ మిషన్ తెచ్చుకుంది. ఈ విషయమే కమలకి చెప్పింది. ఇలా కమల చుట్టుపక్కల ఉన్న నాలుగు ఇళ్ళూ తిరిగింది. కానీ ఏం లాభం లేకపోయింది. ఫ్రెండ్స్‌కు ఫోన్ చేసి అడిగి చూసింది. లాభం లేకపోయింది. ఇప్పుడు కమలకు ఒకే ఒక్క దారి కనిపించింది. డాక్టర్‌ని బతిమాలడ్డమే. రేపు బ్యాంక్ తెరవగానే మొత్తం డబ్బులు ఇచ్చేస్తానని నచ్చచెప్పటమే మిగిలింది.

పరుగెత్తుకుంటూ వెళ్ళి ఆటోలో కూర్చొని ఫలానా ఆసుపత్రికి వెళ్ళమని చెప్పింది. ఆసుపత్రి గుమ్మం ముందుకు వెళ్ళి ఆటో ఆగింది. కమల పరుగెత్తుకుంటూ రిసెప్షనిస్ట్ వద్దకు వెళ్ళి 'రామానుజం అని ఈ రోజు సాయంత్రం ఆక్సిడెంట్ అయ్యి ఇక్కడే చేర్చారు ఆయన ఎక్కడ ఉన్నారు?" అని అడిగింది.

రిసెప్షనిస్ట్ తన బుక్ చూసుకొని "ఈ పేరుతో ఎవ్వరూ లేరు" అన్నాడు.

"కొంచెం బాగా చూసి చెప్పండి. ఈ ఆసుపత్రిలోనే చేర్చారు" అంది కమల కోపంగా.

"సారీ మేడమ్ ఈ రోజు అసలు ఆక్సిడెంట్ కేసులు లేవు" అన్నాడు తాపీగా.

కమలకి తను ఆసుపత్రి పేరు సరిగ్గా విన్నానా అని అనుమానం వచ్చింది. అసలు ఈ ఆసుపత్రేనా? 'సుఖీభవ' అనేగా చెప్పాడు? అని ఆలోచిస్తూ ఏం చెయ్యాలో తోచక బయటకు వచ్చిన కమలను ఎవరో ఆసుపత్రి బయట ఉన్న గార్డెన్ నుంచి పిలిచినట్లు అనిపించి అటు చూసింది. ఆ పిలిచింది ఎవరో కాదు.. రామానుజం. నవ్వుతూ పల్లీలు తింటున్నాడు. పరిగెత్తుకుంటూ కమల రామానుజం దగ్గరకు వెళ్ళి "మీ కేమీ కాలేదు కదా!" అంది పై నుంచి కిందివరకు ఒకసారి చూస్తూ.

"ఏమీ కాలేదు" అన్నాడు.

"మరి ఆ ఫోన్?"

"నేనే చేయించాను"

కమలకు ఎక్కడ లేని కోపం వచ్చింది. రామానుజం చేతిలో ఉన్న పొట్లాన్ని ఒక్కసారి గట్టిగా విసిరికొట్టింది. అది కాస్తా అతని చేతిలో నుండి కింద పడింది. కమల అక్కడి నుండి ఏడ్చుకుంటూ వెళ్ళి ఆటో ఎక్కింది.

❋ ❋ ❋

రామానుజం కూడా ఇంటికి చేరుకున్నాడు. కమలతో మాట్లాడాలని ప్రయత్నిస్తున్నాడు. కానీ కుదరడం లేదు. అతను వచ్చిన

వెంటనే ఆమె తను ఉన్న గది వదిలి వేరే గదికి వెళ్తూ ఉంది. ఈ సారి హాలులో ఉన్న కమలను పట్టుకొని తన వైపుకు తిప్పుకొని రామానుజం ఇలా చెప్పసాగాడు.

"కమలా నువ్వు ఇలా ఇన్‌స్టాల్‌మెంట్‌లో వస్తువులు కొనడం నాకు ఇష్టం లేదు. నాకు వచ్చే జీతం కన్నా ఎక్కువ ఖర్చుపెట్టడం ఎంతవరకు సమంజసం? మన నెల ఖర్చులు పోనూ మిగిలిన డబ్బంతా ఇలా ఇన్‌స్టాల్‌మెంట్ కట్టుకుంటూ పోతే ఎలా? ఇంక డబ్బులు ఎలా కూడబెడతాము? ఎప్పుడు ఇన్వెస్ట్ చేస్తాము? ఇప్పుడు ఇన్‌స్టాల్‌మెంట్స్, క్రెడిట్ కార్డు అన్నీ ఫ్యాషన్ అయిపోయింది. ఇన్‌స్టాల్‌మెంట్ కూడా అప్పుచేయడమే కదా! ఈ వస్తువు కొనకపోతే మన జీవితం వేస్టు అన్నట్టు కంపెనీ వాళ్ళు అడ్వటైజ్ చేసి మన మనస్తత్వాలతో ఆడుకుంటున్నారు. ఇలా వాళ్ళ మాయలోపడి మనం వస్తువులు కొనుక్కుంటూ పోతే రేపు ఏదైనా సమస్య వస్తే ఏం చేస్తాం? రేపు అనేది ఇక లేనట్లు ఈ రోజే మొత్తం ఖర్చుపెట్టేస్తే ఎలా? ఎకనామిక్స్‌లో మార్షల్ చెప్పిన "డిమినిషింగ్ మార్జినల్ యుటిలిటీ" అనే థియరీ ఉంది. పది లడ్లు ఉన్నప్పుడు అన్నీ తినేయాలనిపిస్తుంది. మొదటిది అమిత ఇష్టంతో తింటాం. రెండోదానికి వచ్చేటప్పటికి లడ్డూపై ఇష్టం కాస్త తగ్గుతుంది. అలా పదో దానికి వచ్చేలోపు ఆ ఇష్టం కాస్తా అసహ్యంగా మారుతుంది. ఆ థియరీ చెప్పేది అదే. కానీ మనం "ఇంక్రీజింగ్ మార్జినల్ యుటిలిటీ" అనే సిద్ధాంతం ప్రకారం వెళితే మన జీవితం సుఖంగా ఉంటుంది. ఒక వస్తువు వాడేకొద్దీ దానితో మన బంధం గట్టిపడాలి. దానిని మనం అమితంగా ప్రేమించాలి. నువ్వు పాత మొబైల్ కొన్ని రోజులు వాడావు. తర్వాత దానిపై మోజు పోయింది. వెంటనే మొబైల్ మార్చావు. ఇదే డిమినిషింగ్ మార్జినల్ యుటిలిటీ." అదే ఇంక్రీజింగ్ మార్జినల్ యుటిలిటీ పాటించినట్లు అయితే ఆ పాత మొబైల్ అమ్మేదానివి కాదు. అంత ఎందుకు దాని మూలంగా ఈ అడ్వర్టయిజ్‌మెంట్ ఊబిలో చిక్కుకోకుండా హాయిగా ఉండేదానివి. మన సంపద, ఖర్చు, మనం చేసే పొదుపు మధ్య చక్కటి బ్యాలెన్స్ ఉండాలి. ఇది నీకు చెప్పడానికి ముందు ప్రయత్నించాను. నువ్వు అర్థం చేసుకోలేదు. నీకు ఇది అర్థమయ్యేలా చెప్పాలని ఇలా చేశాను. కమలా ఐయాం సారీ రియల్లీ సారీ! నిన్ను చాలా బాధ పెట్టాను. నన్ను క్షమించు."

కమల, రామానుజం దేని గురించీ అంత లోతుగా ఆలోచించడు అని అనుకునేది. అతనికి ఇంత బాగా ఆలోచించే మనస్తత్వం ఉందని ఇప్పుడే తెలుసుకున్నది.

"పోనీలెండి! ఇలాగైనా నాకు తెలిసి వచ్చింది" అని మనస్ఫూర్తిగా అంది. రామానుజం అది అర్థం చేసుకున్నాడు. అప్పుడు రామానుజానికి కమల భుజాల మీదుగా టి.వి.పై ఏదో కొత్త వస్తువు కనబడింది.

"టి.వి. పై ఏంటి అది?" అని కమలను అడిగాడు.

"కొత్త డి.వి.డి. ప్లేయర్ అంది" అని కాస్త గిల్టీగా ఫీలవుతూ తిరిగి చూసింది. కానీ అక్కడ రామానుజం లేడు.

కొత్త డి.వి.డి. ప్లేయర్ అని వినగానే మూర్ఛపోయి కిందపడ్డాడు. ←

## అందివచ్చిన అవకాశాలు

లిరిల్‌పాప ప్రీతిజింతా ఒక్కసారిగా ఐదు సినిమాల్లో బుక్కయింది. కారణ మేంటయ్యా అంటే ఆ ఐదు సినిమా ల్లోనూ అంతకుముందు రాణీముఖర్జీ ఉందట. కానీ గోవిందా వ్యవహారం బెడిసికొట్టడంతో ఆయనగారు అమ్మడిని పీకి పడేయించాడన్నది బాలీవుడ్ ఉవాచ. దాంతో ఆ అవకాశాలన్నీ ప్రీతిజింతాకే ఇవ్వమని కూడా ఆయనగారే రికమండ్ చేశాడట. అయితే రాణీ, ప్రీతిల మధ్య మంచి స్నేహమే ఉండడంతో ఇద్దరూ తిట్ల పురాణానికి దిగకుండా గుంభనంగానే ఉన్నారు.



